పంజాబ్‌లోకి తెలంగాణ జిగిరి నవల

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత పెద్దింటి అశోక్‌కుమార్ రాసిన జిగిరి నవల పంజాబ్ భాషలోకి అనువదించారు. తెలంగాణ సాధన కోసం తెలంగాణ ప్రజల్ని పెద్దింటి తన రచనలతో చైతన్యం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన నవలలు ఇతర భాషల్లోకి అనువదించారు. తాజాగా జిగిరి నవల పంజాబ్‌లోకి అనువాదమైంది. ప్రముఖ పంజాబ్ రచయిత తారాసేన్ మీటూ పంజాబిలోకి అనువదించగా, ఢిల్లీ పబ్లిషర్స్ నవయుగ పబ్లికేషన్స్ దిపావళీ కానుకగా జిగిరి నవలను ప్రచురించారు. ఈ నవల ఇప్పటి వరకు 12 భారతీయ భాషల్లోకి అనువదించారు. ఓ ప్రముఖ చిత్ర సంస్థ ఈ నవల ఆధారంగా పాన్ ఇండియా సినిమాగా నిర్మిస్తున్నట్లు రచయిత తెలిపారు.



పంజాబ్‌లోకి అనువదించిన జిగిరి నవల

లక్ష ఎకరాల భూములకు సాగునీరందిస్తాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్ 1: నియోజకవర్గంలో లక్ష ఎకరాల భూములకు సాగునీరందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాశ్‌తో కలిసి వేములవాడ నియోజకవర్గంలోని మల్కాపేట రిజర్వాయర్, లచ్చపేట ప్రాజెక్టు, కథలాపూర్ మండలంలోని కలికోట సూరమ్మ చెరువు, వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి ప్రాజెక్టులను పరిశీలించి, సంబంధిత అధికారులతో వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గెస్ట్ హౌస్‌లో ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 9ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందులో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను మొదటి ప్రాధాన్యత గుర్తించి, మల్కాపేట రిజర్వాయర్ కూడా ప్రాధాన్యత జాబితాలో ఉందన్నారు. ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నీటి లభ్యత ఉండి టెక్నికల్ ఫీజుబిలిటీ, బడ్జెట్ ప్రకారం.. ప్రాధాన్యత క్రమంలోని ప్రాజెక్టులను పూర్తిచేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నాయన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రాజెక్టులను సందర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఈ అశోక్ కుమార్, జిల్లా ఇరిగేషన్ ఈఈ అమరెందర్ రెడ్డి, డీఈలు శ్రీనివాస్, కిశోర్, వినోద్ ఉన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్యాకేజ్-9 పనులు పూర్తి చేయాలి

కోనరావుపేట, నవంబర్ 1: కాళేశ్వరం ప్రాజెక్ట్ మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్-9 మిగిలిపోయిన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మల్కపేట గ్రామంలో ప్యాకేజ్-9 కంట్రోల్ రూమ్, పంప్‌హౌస్, లచ్చపేట ప్రాజెక్టులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈఎన్సీ అనిల్, ఈసీ సుధాకర్, ఈఈ అమరేందర్‌రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

వీర్నపల్లిలో రంగురాళ్లు

- చిట్యాల గుట్ట ప్రాంతంలో మూడు లభ్యం
- ఒక్కోటి కిలో, అర కిలోకు పైగానే..
- వజ్రాల మాదిరిగానే ఉన్నాయంటూ సోషల్‌మీడియాలో వైరల్


వ్యవసాయ భూమిలో లభ్యమైన రంగురాళ్లు

వీర్నపల్లి, నవంబర్ 1: వీర్నపలి మండల కేంద్రంలో రంగురాళ్లు లభ్యమయాయి. ఓ వ్యక్తికి చిట్యాల గుట్ట ప్రాంతంలో మూడు రంగురాళ్లు కనిపించగా, ఒక్కోటి కిలో, అర కిలోలకు పైగానే ఉన్నాయి. ఆ రంగురాళ్లు వజ్రాలా మాదిరిగానే ఉండడంతో ఈ విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయింది. వివరాల్లోకి వెళ్తే.. వీర్నపల్లికి పిట్ల రాజేశం మండల కేంద్రంలో ఓ హోటల్ నడుపుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం వీర్నపల్లి-మదిమల్ల శివారులో చిట్యాల గుట్ట ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ మెరుస్తున్న మూడు రంగురాళ్లు కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. ఒకటి కిలో, మిగతా రెండు అర కిలో ఉండడంతో వాటిని వెంటనే తన హోటల్‌కు తీసుకువచ్చాడు. రంగురాళ్లు అచ్చం వజ్రంలా మెరుస్తున్నాయంటూ.. హోటల్‌కు వచ్చేవారు ఫొటోలు తిగి సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీంతో ఆ రంగురాళ్లు కాస్త వైరల్ అయ్యాయి.

నేటి నుంచి రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ టౌన్, నవంబర్ 1: కార్తీక మాసం సందర్భంగా నేటి నుంచి డిసెంబర్ 1వ తేదీవరకు రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ,ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటలవరకు ఈ దీపోత్సవ కార్యక్రమం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.

తండ్రి మృతికి కారణమైన కొడుకు రిమాండ్

కోనరావుపేట, నవంబర్ 1 : మంగళ్లపల్లిలో తండ్రి మృతికి కారణమైన కొడుకును రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన ఆది ఆశయ్య(80) కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తన బాగోగులు చూసుకోవాల్సిన కొడుకు ఆది నర్సయ్య తండ్రిని కొడుతూ హింసిచాడు. ఇదే తరుణంలో ఆశయ్యను ఒక్కసారిగా చేతులతో నెట్టివేయగా, కింద పడి తలకు తీవ్రగాయాలయై చికిత్సపొందుతూ గత జూన్ 1న మృతిచెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా , కొడుకు నెట్టివేయడంతో బలంగా గాయాలై ఆశయ్య మృతి చెందాడని పోలీసుల దర్యాప్తులో తెలింది. తండ్రి మృతికి కారణమైన కొడుకును ఆరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరిలించినట్లు సీఐ వెల్లడించారు. ఇన్‌చార్జి ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రంగోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 1: మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి రంగోత్సవ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటి గోల్డ్, సిల్వర్, బ్రోంజ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎండీ లతీఫ్ శుక్రవారం తెలిపారు. గత నెలలో జరిగిన రంగోత్సవ్ జాతీయ స్థాయి పోటీల్లో పాఠశాల నుంచి 213 మంది ఎంపికై శుక్రవారం అవార్డులందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణహరి విద్యార్థులను అభినందించి, విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందించారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ రూరల్ : సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ , సిరిసిల్ల రూరల్: తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

వేములవాడ రూరల్, నవంబర్ 1: హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అచ్చనపల్లి, మారుపాక గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే చేస్తుండగా, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సర్వే పకడ్బందీగా ఉండాలన్నారు. ఎంపీడీవోలు జయశీల, రాజీవ్ మల్హోత్రా, ఎంపీవో శ్రీధర్ ఉన్నారు.

బోయినపల్లి, నవంబర్ 1 : బోయినపల్లి మండల కేంద్రంలో చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఎన్యూమ రేటర్ బ్లాకులోని 5 ఇండ్లను పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై ఆరా తీశారు. ఎంపీడీవో జయశీల, సిబ్బంది ఉన్నారు.

సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..

సిరిసిల్ల రూరల్, నవంబర్ 1: తంగళపల్లి మండలంలోని తాడూరు, బద్దెనపల్లెలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను సైతం పరిశీలించి, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వారితో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దారు జయంత్‌కుమార్, అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

ముస్తాబాద్ నవంబర్ 1 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి లత ఎన్యూమరేటర్లకు సూచించారు. మండలంలోని తుర్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆమె పర్యవేక్షించారు.

కోనరావుపేట, నవంబర్ 1: నిమ్మపల్లి, కోనరావుపేటతో పాటు పలు గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు. తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఆర్ఐ రాజశేఖర్, అనిల్ ఉన్నారు.

వీర్నపల్లి, నవంబర్1: మండలంలోని పలు గ్రామాల్లో కులగణనపై అధికారులు, సిబ్బంది సర్వే నిర్వహించగా, తహసీల్దార్ మారుతిరెడ్డి పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో వజిద్, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలి

ముస్తాబాద్, నవంబర్ 1: ధాన్యం కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అధికారులను కోరారు. గురువారం చిప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ దాదాపు 20 రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రం వద్ద పోసిన ధాన్యం వద్దనే పడికాపులు కాస్తున్నారని, దీపావళి పండుగ రోజున కూడా రైతులకు ఇబ్బందులు తప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, రైతులు పాల్గొన్నారు.

చందుర్తి, సెప్టెంబర్ 1 : ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వరి పంట చేతికొచ్చి నెలరోజులవుతున్నా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాంటాలు పెట్టి ధాన్యం తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

కలెక్టరేట్, నవంబర్ 1: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని గురువారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల స ముదాయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారి రాందాస్, జిల్లా వైద్యాధికారి వసంత రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

తెలంగాణ చౌక్, అక్టోబర్ 1 : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ చౌక్ : నివాళులర్పిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ వల్లాభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళర్పించారు. టౌన్ సీఐ కృష్ణ, మోగిలి, ఆర్ఐ యాదగిరి, ఆర్ఎస్ఐ శ్రావణ్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, నవంబర్ 1 : మండలంలోని ముచ్చర్లకు చెందిన ఆవునూరి భాస్కర్ (28) అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి కోసం గల్ఫ్‌కు మూడు సార్లు వెళ్లి అక్కడ పని లేక ఇంటికి తిరిగి వచ్చాడు. గల్ఫ్‌కు వెళ్లేటప్పుడు చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెందిన భాస్కర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

కుక్కల దాడిలో మృతి చెందిన జింక

కుక్కల దాడిలో జింక మృతి

ముస్తాబాద్ నవంబర్ 1: మండలంలోని చీకోడ్‌లో గురువారం జింక గ్రామ శివారులోకి రావడంతో కుక్కలు దాడి చేయగా, జింక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారమివ్వగా ఎఫ్ఆర్‌వో అంజలి సిబ్బందిని పంపించి పంచనామా చేసి, దహనం చేశారు.

కోనరావుపేట ఇన్‌చార్జి ఎంపీడీవోగా శంకర్‌రెడ్డి

కోనరావుపేట, నవంబర్ 1 : మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా సూపరింటెండెంట్ గూడ శంకర్‌రెడ్డి అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన శ్రీనివాసమూర్తి ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. దీంతో శంకర్‌రెడ్డి ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

వేములవాడ, నవంబర్ 1: వేములవాడ పట్టణంలో ఇందిరాగాంధీ వర్ధంతి కాంగ్రెస్ నాయకులు గురువారం నిర్వహించారు. అమరవీల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, నాయకులు కొమురయ్య, రమేశ్, మధు, రాంబాబు ఉన్నారు.

ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ చందర్ దంపతులకు సన్మానం

ముస్తాబాద్ నవంబర్ 1 : మండలంలోని సేవాలాల్ తండాకు చెందిన డాక్టర్ చందర్ సిద్దిపేట జిల్లా (ఐఎంఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపిక కాగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో డాక్టర్ చందర్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చంద్రర్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామానికి అన్నివేళలా అండగా ఉంటు గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక..

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 1: గొల్లపల్లిలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా దాసరి విశ్వనాథ్, ఉపాధ్యక్షుడుగా పిట్ల రాములు, కోశాధికారిగా పిట్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా బోయిని మహాదేవ్, దాసరి సత్తయ్య, నారాయణ, లక్ష్మీరాజం, నాగరాజు, దేవయ్య, సరేశ్, బాలు ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సంఘం సభ్యులు అభినందనలు చెప్పారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 1 : మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో చోరీ జరిగిన ఘటన గురువారం తెలిసింది. బుధవారం రాత్రి అమ్మవారి నాలుగు గ్రాముల బంగారు ముక్కుపుడక, ఆరుతులాల వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దుండగులు చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు వివరాలు సేకరించారు.

మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

గంభీరావుపేట, నవంబర్ 1 : మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై శుక్రవారం ఎక్సైజ్ ఎస్ఐ విజయభాస్కర్ అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యతును నాశనం చేసుకోవద్దని వారు సూచించారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ పట్టణాధ్యక్షుడు మనోజ్‌కుమార్

ప్రజల హృదయాల్లో రాసుకున్న పేరు కేసీఆర్

బీఆర్ఎస్వై పట్టణాధ్యక్షుడు మనోజ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 1 : చెరిపేస్తే చెరిగిపోవడానికి నల్లబోర్డుపై సుద్దముక్కతో రాసిన పేరు కాదు కేసీఆర్, తెలంగాణ ప్రజలు తమ హృదయాల్లో నిలుపుకున్న పేరు కేసీఆర్ అని బీఆర్ఎస్వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో చిన్నపిల్లాడిని అడిగినా కేసీఆర్‌పై తన సొంతింటి వ్యక్తిగా చెబుతారన్నారు. 'జబ్ సూరజ్ చాంద్ రహేగా తబ్ తక్ కేసీఆర్ నామ్ రహేగా' అని వర్ణించారు. సూర్య చంద్రులు ఉన్నంత కాలం కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి మూర్ఖపు పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడానికి నిధులు లేవని చెప్తున్న సీఎంకు మూసి ప్రక్షాళనకు రూ. లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. మూసి ప్రక్షాళన ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందిస్తారో ప్రకటన చేయాలన్నారు. మూసి మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద పెడితే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం మానేసి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వై నాయకులు కత్తెర వరుణ్, పంగ మధుకర్, పంగ విష్ణు, వడ్లూరి సాయి పాల్గొన్నారు.

కార్తీక దీపాలు వెలిగించుకుంటున్న భక్తులు

'కార్తీకం'..శుభప్రదం

- నేటి నుంచి కార్తీక మాసం
- ఇంటింటికీ ఆధ్యాత్మిక శోభ

వేములవాడ టౌన్, నవంబర్ 1: మాసాలన్నింటిలోనూ కార్తీకం శ్రేష్ఠమైంది. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనది. దీపావళి తర్వాత కార్తీక మాసం ఆరంభమవుతుంది. సూర్యోదయంలోగా స్నానాలు.. పూజలు.. పునస్కరాలు.. ఉపవాసాలు.. ఈ నెలంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలే కనిపిస్తాయి. మాలాధారణలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత ఉట్టిపడతాయి. కార్తీకమాసం శనివారం ప్రారంభమై, డిసెంబర్1 వరకు కొనసాగుతుంది. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి పర్వదినం. ఈ మాసంలో కార్తీక దీపాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అందుకే నెలంతా దీపారాధన చేయడం కనిపిస్తుంది. నోములు, వ్రతాలు దానధర్మాలకు నెలవైన ఈ మాసంలో శివకేశవులను పూజించడంద్వారా విశేష ఫలితాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో స్నాన, దాన, జపాలు చేస్తే పుణ్యఫలాలు ప్రాప్తిస్తాయి. కనీసం ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ, సోమవారాల్లో లేదా ఒక్క పూర్ణిమ, ఒక్క సోమవారాల్లో నియమనిష్ఠలతో ఉపవాసం ఉండి ఆలయాలకు వెళ్లి దీపం వెలిగిస్తే పుణ్యఫలం వస్తుందని సాక్షాత్తూ బ్రహ్మదేవుడే అన్నట్లు కార్తీక పురాణం చెబుతున్నది. పారే నదిలో స్నానం ఆచరిస్తే పుణ్యం దక్కుతుందని నమ్ముతున్న భక్తులు ఈ మాసంలో తీర్థయాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. కార్తీక పౌర్ణమి రోజున దీపాదానం, తిలాదానం చేయడం వలన ఏడు జన్మల పుణ్యం లభిస్తుందని ప్రతీతి.

మోసాలకు అడ్డా కాంగ్రెస్ : కేంద్ర మంత్రి బండి సంజయ్

ఇల్లంతకుంట, నవంబర్ 1 : మోసాలకు అడ్డా కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే చేసుకోవాలని ఆ తర్వాత అందరం కలిసి అభివృద్ధికి సహకరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ చేతగాని తనంతోనే రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అబద్దాల వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతోందన్నారు. రాహూల్ గాంధీ ఎన్నటికీ ప్రధాని కాలేడని, ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యాదర్శి రెడ్డవేణి గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, సంతోష్, స్వామి, ముత్తక్కా, మధుసూదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లేశం, శ్రావణ్, అనిల్ హరీశ్, అశోక్ ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బండి సంజయ్

దళారులను నమ్మి మోసపోవద్దు

రుద్రంగి, నవంబర్ 1 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్‌రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి కిషన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కేసీరెడ్డి నర్సరెడ్డి, పుట్కపు మహేశ్, నాయకులు గంగం మహేశ్, కంటె రెడ్డి, మంచె రాజేశం, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, దయ్యాల కమలాకర్, రవి, చంద్రయ్య, గండి నారాయణ, పూదరి మహిపాల్ పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

వేములవాడ రూరల్: రైతులు అధైర్యపడొద్దని, ప్రతి గింజా కొనుగోలు చేస్తామని వేములవాడ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హన్మాజీపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ప్యాక్స్ వైస్ చైర్మన్ తూం కాంతరావు, డైరెక్టర్లు సంజీవ రెడ్డి, సురేందర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సయ్య, మధు, ప్రభాకర్, అంజి, లచ్చయ్య, సంతోష్, దేవయ్య, సీఈవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థి

ముస్తాబాద్, నవంబర్ 1: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 ఉషు పోటీలకు మండలంలో నామాపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థి వర్షిత ఎంపిక కాగా, పాఠశాల అధ్యాపకులు శుక్రవారం అభినందించారు. ఈ నెల 29న ఫండస్ పాఠశాల కరీంనగర్‌లో క్రీడా సమైక్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన అండర్-17 ఉషు క్రీడలో 60 కేజీ విభాగంలో పూజ బంగారు పతకం, 56 కేజీ విభాగంలో వర్షిత వెండి పతకం సాధించినట్లు పాఠశాల పీఈటీ స్వప్న తెలిపారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు శనివారం 2న మహబూ బాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను కోచ్ విక్రమ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, డీఈవో, డీవైఎస్‌వో రాందాస్, కేజీబీవీ కో ఆర్డినేటర్ పద్మజ, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉషు అసోసియేషన్ సెక్రటరీ విద్యాసాగర్ అభినందించారు.

ప్రైవేటీకరణ పేరుతో కార్మికుల పొట్ట కొడుతున్నారు..

వేములవాడలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

వేములవాడ, నవంబర్ 1 : కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్మికుల పొట్ట కొడుతోందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు. గురువారం ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలో ర్యాలీ తీసి, మాట్లాడారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్ లాంటి మహనీయుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రూపుదిద్దుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాజులపోశెట్టి, కార్యదర్శి శ్రీరాములు, నర్సయ్య, పండుగ పోషమల్లు, మున్సిపల్ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు మరాఠీ రాజయ్య, ఉపాధ్యక్షుడు గాజుల వజ్రవ్వ, కార్యదర్శి పందుల మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంగం నాయకులు ఉన్నారు.

వేములవాడ టౌన్ : పెద్దసేవపై ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ధనలక్ష్మీపూజలు చేస్తున్న అర్చకులు

పెద్దసేవపై ఊరేగిన స్వామివారు

వేములవాడ టౌన్, నవంబర్ 1 : దీపావళి సందర్భంగా రాజన్న ఆలయంలో గురువారం రాత్రి రాజన్నకు, శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, పెద్దసేవపై పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి మంగళహారతులు పట్టి, మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా రాజన్న ఆలయంలో ధనలక్ష్మీ పూజలు

రాజన్న ఆలయంలో దీపావళిని పురస్కరించుకుని గురువారం రాత్రి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ధనలక్ష్మీ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్యాషియర్ గట్టు గౌతమ్, దీప్తి దంపతులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

వంగిన ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు

వీర్నపల్లి, నవంబర్ 1: మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రక్కను ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటు చేసిన స్తంభాలు ఒక ప్రక్కకు ఒరిగాయి. నిత్యం వందలాది మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లే దారి ప్రక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు కిందపడుతుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు భయందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ప్రక్కకు ఒరిగిన ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు

నేటి నుంచి సహస్ర దీపోత్సవం

వేములవాడ టౌన్, నవంబర్ 1: కార్తీకమాసం సందర్భంగా నేటి నుంచి పట్టణంలోని శ్రీరాజేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహస్రదీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారని ట్రస్ట్ అధ్యక్షుడు రాగంపేట హరిబాబు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం గోపూజ, రుద్రాభిషేకం, సప్తహారతులు, దీపాలంకరణ ఉంటుందన్నారు. 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బ్రహ్మశ్రీ శాస్త్రుల రఘురామశర్మ చే భాగవత సప్తాహ కార్యక్రమం ఉంటుందన్నారు. 16న శివకేశవుల కల్యాణం, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని హరిబాబు తెలిపారు.

ముస్తాబాద్ : పటాకులు కాలుస్తున్న మహిళలు

రుద్రంగి : పటాకులు కాలుస్తున్న చిన్నారులు, మహిళలు

ఘనంగా దీపావళి

జిల్లాలో ప్రజలు దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఇండ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాలను అందంగా అలంకరించి, లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఉత్సాహంగా పటాకులు కాల్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్యాలయ సిబ్బందితో కలిసి పటాకులు కాల్చారు. శుక్రవారం ఇండ్లలో కేదారేశ్వర స్వామికి నోములు, వ్రతాలు ఆచరించారు.

వేములవాడ టౌన్/ముస్తాబాద్/రుద్రంగి/ఇల్లంతకుంట/బోయినపల్లి


వేములవాడ టౌన్ : పటాకులు కాలుస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్